GOVERNMENT DEGREE COLLEGE (W)

MAHABUBANGAR

DEPARTMENT OF TELUGU

STUDENT STUDY PROJECT

TOPIC TITLE:

# “A STUDY ON PROVERBS”

# జానపద సామెతలు

NTR GOVERNMENT DEGREE COLLEG (W)

MAHABUBANGAR

DEPARTMENT OF TELUGU

CERTIFICATE

This is to certify that the students study project entitled A study on Dilectical words and usage of Palamuru Region-A case study in Mahabubanagar district, is a original study being carried out by bonafied students of NTR Government Degree College (W) Mahabubnagar for the academic year 2021-22.

| S.No | Name of the Student | Group | Hall Ticket no. |
|---|---|---|---|
| 1 | K Sravanthi | B.com(CA) III yr | 19033030405079 |
| 2 | K Nikhitha | MPCS III yr | 19033030468065 |
| 3 | M Bhavani | MPCS II yr | 20033030468087 |
| 4 | Renuka | MPCS II yr | 20033030468105 |
| 5 | B Nikhitha | MPCS II yr | 20033030468018 |
| 6 | P Shireesha | MPCS II yr | 20033030468127 |

PROJECT SUPERVISOR HEAD OF THE DEPARTMENT

PRINCIPAL

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | అంశము | పుట సంఖ్య |
|---|---|---|
| 1 | పరిచయం | 6 |
| 2 | లక్ష్యాలు – ఉద్దేశ్యాలు | 7 |
| 3 | సామెతలు - లక్షణాలు | 8 |
| 4 | పరిశోధన పద్ధతి | 9 |
| 5 | ప్రాయోగిక పని | |
| | అ) పౌరాణిక సామెతలు | |
| | ఆ) నీతి బోధక సామెతలు | |
| | ఇ) వ్యక్తిగత సామెతలు | |
| | ఈ) సూత్రపు సామెతలు | |
| | ఉ) మానసిక సామెతలు | |
| 6 | ముగింపు | |
| 7 | పరిశీలన గ్రంథాలు | |
| 8 | చిత్ర మాలిక | |

SUBMITED BY

Smt. V PUSHPALATHA

HOD Department of Telugu

1) Smt. Sunitha

2) Sri B. Yadaiah

3) Sri P Prabhakar

MRS. Dr. K PADMAVATHI, PRINCIPAL

NTR GOVT DEGREE COLLEGE FOR WOMEN

Affiliated to Palamuru University,

Mahabubnagar.

TELANGANA,

2021-2022

# తెలంగాణ సామెతలు

# పరిచయం

ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేది సామెతలు. మాటకు సామెత సొంపునిస్తుంది. బలం ఇస్తుంది. వీటిలో మానవ స్వభావ చిత్రణ, లోకజ్ఞత, సలహా, హెచ్చరిక మరియు మంచి చెడ్డలు మొదలైనవి ఉంటాయి. పెద్దలు తమ అనుభవంతో చెప్పినవే సామెతలు. సామెతలను లోకోక్తులు, నానుడులు అని కూడా అంటారు.
తెలుగు భాషకు ఉన్నంత చరిత్ర తెలుగు సామెతలను కూడా ఉంది. సామెతలు పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవాలంటే తెలుగు జాతి పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవాల్సిందే. సామెతలు అధ్యయనం వల్ల మానవుని స్వభావం, జీవనం, ఆలోచన విధానం మొదలైనవి తెలుసుకోవడానికి వీలవుతుంది. సామెతలు సామాన్య జన జీవనంతో పెనవేసుకొని ఉంటాయి. సామెతలలో అనంత వైవిధ్యం ఉంది. సామెతల వలన చెప్పదలచిన విషయం స్పష్టంగా తెలుస్తుంది. సామెత లేని మాట, ఆమెత లేని ఇల్లు వంటిదని అంటారు. అంటే సామెత లేని మాట విందులేని ఇల్లు లాంటిదని అర్థం.
డా.జి.యస్.మోహన్ గారు సామెతలను కొన్ని రకాలుగా వర్గీకరించారు.

1.సూత్రపు సామెతలు.

2. నీతి బోధిక సామెతలు.

3. పౌరణిక సామెతలు.

4. ప్రశ్నార్థ రూపక, ప్రశ్నోత్తర సామెతలు.

5. వ్యక్తిగత సామెతలు.

6. హాస్యపు సామెతలు.

7. వైద్యపు సామెతలు.

8. గృహ జీవన సంబంధిత సామెతలు.

9. సామాజిక, మానసిక సామెతలు.

ఇలా సామెతలను అనేక రకాలుగా విభజించడం జరిగింది.

## లక్ష్యాలు -ఉద్దేశ్యాలు

1) ఈ ప్రయోగిక పని వలన విద్యార్థులు సృజనాత్మక వైఖరులు పెంపొందించుకుంటారు.

2) సామెతల సేకరణ క్రమంలో భాషపట్ల, తెలుగు సాహిత్యం పట్ల, జానపద విజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించుకుంటారు.

3) అంతరించిపోతున్న సామెతలను మళ్ళీ వెలుగులోకి తీసుకురావడం.

4) సామెతల ద్వారా భాషాస్వరూప స్వభావాన్ని తెలుసుకోవచ్చు.

5) సామెతలలో ఉన్నటువంటి విషయాన్ని అర్థం చేసుకోని తమ పూర్వజ్ఞానంతో సమన్వయం చేసుకుంటారు.

6) భాషలో సందర్భనుసారంగా సామెతలను విరివిగా ఉపయోగించడం.

7) నూతన సామెతలను విశ్లేషించగల్గుతారు.

8) సామెతల ద్వారా నూతన జ్ఞానాన్ని పెంపొందించుకుంటారు.

9) తెలుగు భాష సంపదను పెంపొందించుకుంటారు.

10) సామెతలలోని చమత్కారం, వ్యంగ్యం, హృదయాలను హత్తుకునేలా ఉండటం వలన ఎక్కువకాలం గుర్తుండిపోతాయని తెలుసుకుంటారు.

11) సృజనాత్మకతను పెంపొందించుకోవడం.

12) సాంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం.

13) మాతృభాషపై గౌరవాన్ని పెంపొందించడం.

## సామెతలు-లక్షణాలు

1) సంక్షిప్తత.

2) వాక్యరూపంలో ఉండటం.

3) అనుభవరూపంలో ఉండటం.

4) తీక్షణత.

5) వివేకవంతమైన అంశాన్ని కలిగి ఉండటం.

6) సార్వజనీనత కలిగి ఉంటుంది.

7) ఉపదేశాత్మకంగా ఉండటం.

8) వాచ్యార్థం కంటే వ్యంగ్యార్థానికి ప్రాధాన్యం ఇవ్వటం.

## పరిశోధన పద్ధతి:

1. విద్యార్థులు వారి వారి గ్రామాలలో పర్యటించి స్వయంకృషితో తెలుగు సామెతలను సేకరించడం జరిగింది.

2. ఉపాధ్యాయులు విద్యార్థులకు కావలసిన సలహాలు, సూచనలు అందించడం జరిగింది.

3. గ్రామంలోని పెద్దలను కలిసి వారితో మమేకమై, వారికి తెలిసినటువంటి సామెతలను విద్యార్థులు సేకరించడం జరిగింది.

4. పరిశోధనా అంశాన్ని వివిధ భాగాలుగా విభజించుకొని తులనాత్మకంగా అధ్యయనం చేయడం జరిగింది.

5. పరిశోధనకు సంబంధించినటువంటి విషయ సేకరణకు వివిధ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన గ్రంథాలను విద్యార్థులు అధ్యయనం చేయడం జరిగింది.

6. అంతర్జాల సహాయంతో సామెతలను సేకరించడం జరిగింది.

7. కళాశాల గ్రంథాలయమును సందర్శించి సామెతల సమాచారాన్ని సేకరించడం జరిగింది.

8. విద్యార్థులు సేకరించినటువంటి సామెతలను బృంద చర్చ నిర్వహించి అధ్యాపకుల సలహాలతో సామెతల అర్థ వివరణ తెలుసుకోవడం జరిగింది.

# పౌరాణిక సామెతలు

## పౌరాణిక సామెతలు:

1. మాటలు కోటలు చాటుతాయి చేతలు గడప దాటవు.

వివరణ: బైట బడాయి మాటలు గొప్ప మాటలు చెప్పేవాడు పనుల విషయంలో మాత్రం ఇంటి గడప దాటడం అని అర్థం.

2 మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు.

వివరణ: తాటి చెట్టుపై నుండి తాటికాయ మీదపడితే దెబ్బ తగులుతుంది అస్సలే తన పరిస్థితి బాగాలేక వ్యాధితో బాధపడుతూ మూలుగుతున్న నక్కపైనా మళ్లీ తాటికాయ పడడం ఇంకా బాధ నటిస్తుంది అలాగే అసలే బాధతో సతమతమవుతున్న వారికి ఇంకో కష్టం వస్తే ఈ సామెత వాడతారు.

3.చిల్లీకి చింతపండొతినట్లు,

వివరణ: తప్పును దాచటానికి ప్రయత్నం చెయ్యడం.

4. గుమ్మనిండా గింజలు ఉండాలే గూటాల వల్లే బిడ్డల వుండాలి.

వివరణ: ఏమాత్రం శ్రమ లేకుండా అంతా మంచే జరగాలని ఆశించడం.

5. ఈతకు లోతు లేదు.

వివరణ: ఎంతటి కష్టానైనా ఎదుర్కొనే ధైర్యం.

6.అరచేతిలో వైకుంఠం చూపినట్లు.

వివరణ: కష్టమైన

దానిని కూడా సులభంగా అరచేతితో చూపించగలను అని మోసగించటం.

7. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న.

వివరణ: ఎవరి గురించైనా గొప్పగా ఘనంగా చెబుతున్నప్పుడు అతని కంటే గొప్పవాడు ఉన్నాడని పోల్చుతూ చెప్పే సామత.

8 అగడ్తలో పడ్డ పిల్లికి అదే వైకుంఠం.

వివరణ: మానవుడు గత్యంతరం లేని సమయంలో పరిస్థితులకు అనుగుణంగా జీవిస్తాడు అనే సమయంలో వాడే సామెత.

9. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు.

వివరణ: తెలిసినవాళ్లు తప్పుచేస్తే కనిపెట్టడం కష్టం అనే సందర్భంలో వాడే సామెత.

10.నారుపోసిన దేవుడు నీరు పోయాక మానడు.

వివరణ: పని మొదలు పెట్టాక దాన్ని పూర్తి చేయాలి అని అర్థం.

11. శివుడి ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు.

వివరణ: దేవుని ప్రమేయం లేకుండా ఏ పని జరగదని అర్థం.

# నీతి బోధక సామెతలు

## నీతి బోధక సామెతలు:

1.కట్టకు పుట్ట చెట్టటు చెట్టుకు తొర్ర చేటు.

వివరణ: కొంతహాని చేసినట్టుగా కనబడినా భవిష్యత్తులో పెద్ద కీడు జరగటం.

2.ఏనుగు కూచున్న గుర్రం అంతెత్తు

వివరణ: గొప్పవారు ఒక సందర్భంలో తగ్గి ఉన్నా వారి ఘనతకు చేటు రాదు.

3.ఎనుగర్ర బలముంటే ఎన్ని వేషాలైనా ఎక్కియొచ్చు.

వివరణ: మనిషి బలంగా ఉంటే ఎన్ని గొప్ప పనులూ అయినా చేయవచ్చు.

4.దొప్పడంబలి కోసం దోసిట్లో అంబలి ఒలకబోసింది.

వివరణ: అత్యాశకు పోయి ఉన్నది పోగొట్టుకోవడం.

5.నవ్వు నాలుగు విధాల చేటు.

వివరణ: అనవసరంగా నవ్వితే దాని వల్ల అనేక అనర్థాలు కలుగుతాయి.

6.దురాశ దుఃఖానికి చేటు.

వివరణ: మనిషికి ఆశ ఉండొచ్చు కానీ దురాశ ఉండకూడదు దురాశ అనేక అనర్థాలకు కారణం.

7.అర్ధ బలం కంటే అంగబలం ఎక్కువ.

వివరణ: డబ్బుతో కంటే మానవ సహాయంతో ఎంతటి కార్యాన్నైనా సులభంగా సాధించవచ్చు.

8.అన్నీ ఉన్నా కు అణిగిమణిగి ఉంటుంది ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతోంది.

వివరణ: గొప్పవారు మౌనంగా ఉంటారు ఏమీ తెలియని వాళ్లు గొప్పలు చెప్పుకుంటారు.

9.అప్పు నిప్పు లాంటిది.

వివరణ: నిప్పులో చేతులు పెడితే ఎంత ప్రమాదమో ఇతరులతో అప్పు తీసుకోవడం కూడా అంతే ప్రమాదం.

10.దయలేని అత్తకు దండం పెట్టిన తప్పు.

వివరణ: అర్థం చేసుకోలేని వారికి ఏం చెప్పినా తప్పుగానే కనిపిస్తుంది.

11.విత్తు మంచిదైతే మొక్క మంచిదవుతుంది.

వివరణ : ఆలోచన మంచిదయితే ఫలితం కూడా మంచిగా ఉంటుంది.

12.అప్పు లేని వాడే అధిక సంపన్నుడు.

వివరణ: సంపాదించే డబ్బు అంతా అప్పు కట్టడానికి సరిపోతే సంతోషంగా ఉండలేము అని అర్థం.

13.ఆరు నెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు.

వివరణ: ఆరునెలలు ఎవరితోనైనా స్నేహం చేస్తే వారి అలవాట్లు మనకు కూడా వస్తాయి కనుక మంచి అలవాట్లు ఉన్న వారితో స్నేహం చేయాలి.

14.తుంగ దించి బండను ఎత్తుకున్నట్లు.

వివరణ: చిన్నచిన్న కష్టాలను పోగొట్టుకోవడానికి ప్రయత్నించి అధిక కష్టాలని తెచ్చుకున్నట్టు.

15.అర్థరాత్రి వేళ మద్దెల దరువు.

వివరణ: సమయం కాని సమయంలో చేయతగని పనులు చేస్తే అర్ధరాత్రివేళ మద్దెల దరువు అంటారు.

16.తాడిన తన్నేవాడొకడైతే వాడి తల తనె వాడొకడు.

వివరణ: తానే గొప్పవాడు అని అనుకుంటే వాడి కన్నా గొప్ప వాళ్లు ఉంటారు.

17.రవ్వ రవ్వ కూడబెట్టి గువ్వ నోట్లో పెట్టినట్లు.

వివరణ: ఎవ్వరికీ దానం చెయ్యక తాను తినకా దాచిపెట్టి ఇంకెవడికి పెట్టినట్టు.

18.కడుపు చించుకుంటే కాళ్ల మీద పడ్డట్టు.

వివరణ: బాధను చెప్పుకుంటే అలిసిపోయినట్టు.

19. క్షేత్రం ఎరిగి విత్తనం పెట్టాలే గోత్రం ఎరిగి పిల్లను చూడాలి.

వివరణ: పంట వేసేటప్పుడు అనుకూలతను పెళ్లి పిల్లలు చూడడానికి వెళ్లినప్పుడు గోత్రం చూసి వెళ్లాలి.

20.మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె.

వివరణ: తినడానికి లేకపోయినా సోకులకు పోయినప్పుడు వాడతారు.

21. ఊరి దగ్గర చేనుకు అందరూ దొంగలే.

వివరణ: అవకాశం ఉంటే అందరూ తప్పు చేయడానికి చూస్తారు.

22.మంది మాటలు పట్టుకుని మనం బోతే మల్లు వచ్చేవరకు ఇల్లాగమైనట్టు.

వివరణ: ఇతరుల మాటలు వినరాదు.

23.గురువు మాట మీరరాదు గడ్డపార మింగరాదు.

వివరణ: గురువు మాటలకు ఎంతో గౌరవం ఇచ్చి తప్పకుండా చెప్పిన మాట వినాలి.

24.చింత చచ్చినా పులుపు చావదు.

వివరణ: కొందరికి వయసు ఎంత పెరిగినా వారి స్వభావంలో మార్పు రాదు.

25. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి.

వివరణ: చిన్న విషయంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

26.ముల్లును ముల్లుతోనే తీయాలి.

వివరణ: ఎవరైనా మోసం చేసి మనల్ని దగా చేస్తే అటువంటివారిని మోసంతోనే చేయించాలి.

27. చెలిమితో ఛైదైనా తినిపించవచ్చు గానీ బలిమితో పాలైనా తాగించలేం.

వివరణ: మంచితనం ఉంటే ఏదైనా ఏ పనినైనా సాధించవచ్చు.

# వ్యక్తిగత సామెతలు

## వ్యక్తిగత సామెతలు:

1) అత్త సొత్తు అల్లుడు దానం చేసినట్లు.

వివరణ: గొప్పతనం కోసం అర్హత లేని పనులు చేయడం.

2) అన్నం పెట్టిన ఇంటికి కన్నం వేయడం.

వివరణ: ఉపకారనికి అపకారం చేయడం.

3) ఆకలి

ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు.

వివరణ: అవసరాలు లోపాలను ఎంచనివ్వవు.

4) మావోనికి ముప్పై రెండు గుణాలు

మంచియే రెండే రెండు పాడు తనకు

దెలాది ఒకడు చెపితే వినడు.

వివరణ: ఎవరు చెప్పినా వినని మూర్ఖత్వం.

# సూత్రపు సామెతలు

## సూత్రపు సామెతలు:

1.చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు.

వివరణ: ఎన్ని చెప్పినా వినకుండా మొండిగా ప్రవర్తించే వారికి వాడే సామెత .

2. అందితే జుట్టు అందకపోతే కాళ్లు.

వివరణ: అవకాశాన్ని బట్టి మారే వారినుద్దేశించి వాడే సామెత.

3. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం.

వివరణ: చిన్న పనికి పెద్ద పథకం లేదా బలం అవసరం లేదన్న సమయంలో వాడే సామెత.

4. ఆలస్యం అమృతం విషం

వివరణ: చేయాల్సిన పనిని సరైన సమయంలో చేయకపోతే మంచైనా జరగవచ్చు లేదా ఇబ్బందులైనా ఎదురవ్వవచ్చు.

5.కత్తి పోటు కప్పిన కలం పోటు తప్పదు.

వివరణ: కత్తికంటే కలానికి ఎక్కువ పదును ఉంటుందని మనుషుల్ని కదిలిస్తుందని అర్థం.

6. పొద్దుట వచ్చిన వాన పొద్దు తిరిగి వచ్చిన చుట్టం పోరు

వివరణ: పొద్దున వచ్చిన వాన రాత్రికి వచ్చిన చట్టం అప్పుడే ఆగదు లేదా పోరు అని అర్థం.

7. గంగిగోవు పాలు గంటెడైనను చాలు.

వివరణ: మంచిపని పనికొచ్చే పని చిన్నదైనా పరవాలేదు పనికిరానిది దానివల్ల ఉపయోగం ఉండదని అర్థం.

8. కుక్కకు వేషం వేసిన మునగక మానదు.

వివరణ: ఏం చేసినా పుట్టుకతో వచ్చిన స్వభావం మారదు అని అర్థం.

9. నరం లేని నాలుక నాలుగు విధాలు.

వివరణ: నరం లేని నాలుక ఎన్నయినా మాట్లాడొచ్చు.

10.రెక్కాడితే కాని డొక్కాడదు.

వివరణ: కష్టం చేస్తేగాని ఆకలి తీరదు.

11.అన్ని దానాల్లో అన్నదానం మిన్న.

వివరణ: మనిషికి అత్యవసరమైన అన్నమును దానం చేయడమే గొప్ప దానం అందువల్లనే అన్ని దానములను అన్నదానం
మిన్న అన్నారు.

12.గుడ్డికన్నా మెల్ల మేలు.

వివరణ: అస్సలు ఏమీ లేనిదానికంటే ఏదో ఒకటి ఉండటం మంచిది.

13. అభ్యాసం కూసు విద్య.

వివరణ: అభ్యాసంతో ఎంత కష్టమైనదైనా సులభమవుతుంది.

14.విత్తు మంచిదైతే మొక్క మంచిదౌతుంది.

వివరణ: ఆలోచన మంచిదైతే ఫలితం కూడా బాగానే ఉంటుంది.

15.ఎన్ని పుట్టాలెతిన ఇత్తడి ఇతడే.

వివరణ: ఎంత ప్రయత్నించినా మంచి మంచిగానే ఉంటుంది చెడు చెడుగానే ఉంటుంది.

16.కోటి విద్యలు కూటి కొరకే.

వివరణ: ఎంత చదివినా కూడా అంతమనే ఆకలి తీర్చుకోవడానికి అని అర్థం.

17. గోరంత దీపం కొండంత వెలుగు.

వివరణ: దీపము చిన్నది అయినా ఇల్లంతా వెలుగునిస్తుంద

18.మనసుంటే మార్గం ఉంటుంది.

వివరణ: ఏదైనా పనిని మనం చెయ్యాలనుకుంటే ఎట్లయినా మనం ఆ పనిని పూర్తి చేస్తాము.

19.అద్దంమీద ఆవగింజలు పడ్డట్టు.

వివరణ: అద్దం ఆవగింజ రెండు నూనువుగా ఉండటంతో నిలకడ లేకుండా జారిపోతుంది ఎవరైనా ఒక చోట నిలకడగా లేకపోతే ఈ సామెతను వాడతారు.

20. అప్పు ఆదా కాదు వాపు బలుపు కాదు.

వివరణ: అప్పుచేసి తీసుకున్న డబ్బు సంపాదన లేదా పొదుపు కాదు . అలాగే శరీర అవయవాలు లావెక్కితే అది బలంతోకాదు అనారోగ్యంతో లావెక్కడం అని తెలుసుకోవాలి.

21.అన్నీ ఉన్న ఆకు అణిగిమణిగి ఉంటుంది . ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతోంది.

వివరణ: అన్నీ తెలిసిన వాళ్లు నిశ్శబ్దంగా ఉంటారు. ఏమీ తెలియనివారు గొప్పలు చెప్పుకుంటూ ఉంటారు.

22.అంత్య నిష్టూరం కంటే ఆది నిష్ఠూరం మేలు.

వివరణ: ఒక పని చేసేటప్పుడు దానివల్ల మంచి జరగదు అని పనంతా అయిపోయిన తరవాత తెలిసే కన్నా ఆ పని మొదలు పెట్టేముందు తెలిసి ఆపేస్తే మంచిది.

23.పరిగెత్తి పాలు తాగడం కన్నా నిలబడి నీళ్లు తాగడం మంచిది.

వివరణ: కంగారుపడి తప్పు పనులు చేసే బదులు ఆలోచించి సరైన పనిని చేయడం మంచిది.

24. అనువుగాని చోట అధికులమనరాదు.

వివరణ: మనకు తగని చోటులో మన గొప్పలు చెప్పుకోరాదని అర్థం.

25.అయితే ఆదివారం లేకుంటే సోమవారం.

వివరణ: పని ఈరోజు కాకపోతే రేపు అవుతుంది అని సందర్భంలో వాడతారు. 26. ఏనుగులు వెళుతూ ఉంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.

వివరణ: గొప్పవాళ్ళను చూసి అవివేకులు ఎగతాళి చేసినంత మాత్రాన వారి గొప్పతనం ఏమీ తగ్గిపోదు అనే సందర్భంలో వాడతాము.

27. దున్నకుండా వేస్తే కొయ్యకుండా పండుతుంది.

వివరణ: ఏపనైనా మనసు పెట్టి చేస్తే అది ఫలితాన్ని ఇస్తుంది లేకపోతే ఫలితం శూన్యం.

28.గాలికి గడ్డపారలు కొట్టుకుపోయినట్టు.

వివరణ: మోసం చేసే వారి స్వభావాన్ని గురించి తెలిపేటపుడు వాడే సామెత.

29. ఊరు దూరమైంది కాడు దగ్గరైంది.

వివరణ: వృధ్యాప్యం చివరి దశలో ఉండటం.

30. ఉరికురికి కొట్టినా మోట పారలేదు.

వివరణ: ఎంత శ్రమపడినా ఫలితం లేకపోవడం.

31.కొన్నది బింకెడు కొసరేది లొట్టెడు.

వివరణ: తక్కువ పని చేసి ఎక్కువ లాభాన్ని ఆశించడం.

32.తోచని పనికి తుక్కులాటెక్కువ.

వివరణ: పనిచేయడం రాకపోతే అన్నీ తప్పులే కనిపిస్తాయి.

33.ఎన్ని వేషాలేసినా కూటికె ఇన్నేండ్లు బతికిన కాటికె.

వివరణ: ఎన్ని వేషాలేసినా చివరికి ఇంటికి రావాలి. ఎన్ని ఏళ్లు బతికిన చివరికి చావాల్సిందే.

34.కాకిలా కలకాలం జీవించడంకన్న హంసలాగా ఆరునెలలు జీవించడం మిన్న.

వివరణ: నీచాతినీచంగా ఎక్కువ కాలం బ్రతికె కంటే గొప్పగా కొంతకాలం బతకడం చాలా మంచిది.

35. పాళాయంలో ఉన్నప్పుడు పందిపిల్ల కూడా అందంగా కనిపిస్తోందట.

వివరణ: యవ్వనంలో ఉన్నప్పుడు పందిపిల్ల కూడా అందంగా కనబడుతుంది అర్థం.

36. పిల్లగాడు బావిల పడ్డాడంటే, ఆగు అంబలి తాగి వస్తా అన్నాడంట

వివరణ : ప్రమాదం జరుగుతున్న నిర్లక్ష్యంగా వ్యవహారించడం

37. చెట్టు మీద ఉండంగానే విస్తరాకులు అల్లిండంట

వివరణ : ఆలస్యంగా చేసినదాన్ని ముందే చేసినట్లు చెప్పుకోవడం.

# మానసిక సామెతలు

## మానసిక సామెతలు:

1. అందని ద్రాక్ష పుల్లన.

వివరణ: దొరకని దానిలో లోపాన్ని ఎంచడం.

2. తీగలాగితే డొంకంతా కదిలినట్టు.

వివరణ: ఒక విషయాన్ని గురించి ఆరాతీస్తే ఇతర విషయాలు ఎన్నో తెలిసినట్లు.

3. గోరుచుట్టు మీద రోకలి పోటు.

వివరణ: కష్టాల మీద కష్టాలు రావటం.

4.తానొకటి తలిస్తే దైవం మరొకటి తలెత్తినట్లు.

వివరణ: తన చేతిలో లేని పని అని అర్ధం.

5.తింటేగాని రుచి తెలియదు దిగితేగానీ లోతు తెలియదు.

వివరణ: స్వానుభవం లేకపోతే సహజ విజ్ఞానం తెలియదు.

6. చేసిన పాపాలకు పెట్టిన దీపాలకు సరి.

వివరణ: చెడును పోగొట్టుకోవడానికి చేసే మంచి పనులు ఎక్కువ ఫలితాన్ని ఇవ్వవు.

7. ఎంత చెట్టుకు అంత గాలి.

వివరణ: శక్తిని బట్టి ఫలితం కూడా ఉంటుంది.

8. పానకంలో మునిగినా గరిటకు తీపి తెలియనట్లు.

వివరణ: గొప్పవారి మధ్య ఉన్న మూరు?డు ఏమీ నేర్చుకోలేదు.

9.అనుమానం పెనుభూతం.

వివరణ: ఒక్కసారి అనుమానం మొదలైతే అది మనుషులను వెంటాడుతూనే ఉంటుంది.

10. అయ్యవారిని చెయ్యబొతే కోతి అయినట్లు.

వివరణ: అంకితభావంతో చెయ్యనిపని మంచి ఫలితాన్నివ్వలేదు.

11. రాలిన ఆకు విలువ ఎండిన కొమ్మకి తెలిసినట్టు.

వివరణ: వస్తువుగానే మనిషిగానే మనకి దూరమైన తర్వాతే వాటి విలువ తెలుస్తుంది.

12. గోడమీద పిల్లివాటం .

వివరణ: సమయానుకూలంగా ప్రవర్తించే స్వభావం.

13.ఆకలి ఆకాశమంతా నోరు సూది బెజమంత.

వివరణ: ఆకలి విపరీతంగా ఉన్నా ముందు ఎన్ని ఉన్నా కడుపులో పుట్టినంతనే తింటాము.

14.ఆలూలేదు చూలూలేదు అబ్బాయి పేరు సోమలింగం.

వివరణ: పనిని మొదలు పెట్టకుండానే ఫలితాన్ని గురించి ఆలోచించడం.

15.అందని మామిడి పండ్లకు అర్రులు చాచటం.

వివరణ: మన జీవితంలో కొన్ని విషయాలు జరగవు అని తెలిసినా కూడా వాటి కోసం మనం ఆరాట పడకూడదు.

16. అవ్వా కావాలి బువ్వా కావాలి అంటే కుదరదు.

వివరణ: ఉన్నదానిలో సర్దుకోకు0డ లేనిదాన్ని కోసం ఆరాటపడటం తగదు.

17.అన్నం చొరవ కానీ అక్షరము చొరవ కాదు.

వివరణ: అన్నం తినడానికి ఆసక్తి చూపించినంతగా అక్షరాలు నేర్చుకోవడానికి చూపించరు చిన్నపిల్లలు ఆసక్తి అనే సమయంలో వాడే సామెత.

18.గాలిలో మేడలు కట్టినట్టు.

వివరణ: ఊహల్లో తేలిపోవడం.

## ముగింపు:

జానపదుల మాటలలో మమేకమై సజీవంగా ఎప్పటికీ నిలిచిపోయే సామెతలు,పల్లె ప్రజలు మాట్లాడే స్వచ్ఛమైన జీవభాషలో అంతర్భాగమై అస్తిత్వాన్ని కోల్పోకుండా భావితరాలకు అందించబడుతుంది. అయితే కొన్ని కనుమర్గై ఉన్నటువంటి సామెతలను భావితరాలకు అందిచాలనే ఉద్దేశంతో మా తెలుగు విభాగపు అధ్యాపకుల ప్రత్సాహంతో ఈ ప్రయోగం పనిని చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా మా పల్లెలకు వెళ్లి వృద్ధులను, రైతులను, గృహిణులను కలుసుకొని కానుమర్గై పోతున్నటువంటి సామెతలను సేకరించి వాటిని వివిధ రకాలుగా వర్గీకరించి ఈ ప్రయోగం పనిని మేము సమిష్టిగా చేయడం జరిగింది. ఈ మా ప్రయత్నం తెలుగు భాషాభిమానులకు మరియు, సామెతలను ఆస్వాదించే వారికి ఉపయోగపడుతుందని మా ఆకాంక్ష.

## పరిశీలన-గ్రంథాలు

GS మోహన్

•కళాశాల గ్రంథాలయం.

•డా బి. ఆర్ అంబేద్కర్ జానపద సాహిత్యం (పుస్తకం).

•అంతర్జాల పరిశీలన.

•తెలుగు సామెతలు - గోవిందరాజు చక్రధర్.

•గ్రామాల పర్యటన.

## చిత్ర మాలికలు:




GPS Map Camera
Mahbubnagar, Telangana, India
P2J2+X57, Bhageeratha Colony, BalajiNagar Colony,
Mahbubnagar, Telangana 509001, India
Lat 16.732338°
Long 78.000385°
31/10/21 06:51 PM
Google




GPS Map Camera
Mahbubnagar, Telangana, India
P2J2+X57, Bhageeratha Colony, BalajiNagar Colony,
Mahbubnagar, Telangana 509001, India
Lat 16.732337°
Long 78.000378°
31/10/21 06:39 PM











GPS Map C
Janampeta, Telangana, India
JXGJ+FXW, Janampeta, Telangana 509382,
India
Lat 16.626842°
Long 77.982344°
02/11/21 09:06 AM


Janampeta, Telangana, In
JXGJ+FXW, Janampeta, Telangana 5C
India
Lat 16.626843°
Long 77.982346°
02/11/21 09:06 AM
Google


GPS Map Camera
Mahbubnagar, Telangana, India
Old Railway Gate Rd, Veerannapet, Veeranna Pet, Mahbubnagar, Telangana
509001, India
01/11/21 05:49 PM
Google


ధన్యవాదాలు